TNI
TELUGU NEWS INTERNATIONAL
అంతర్జాతీయ తెలుగు వార్తా వేదిక
WWW.TNILIVE.COM

# మహాత్ముని స్మారకస్థలి సందర్శించిన సామవేదం షణ్ముఖశర్మ



డాక్టర్ సామవేదం షణ్ముఖ శర్మ ఆదివారం నాడు ఇర్వింగ్‌లోని మహాత్మా గాంధీ స్మారకస్థలిని సందర్శించి నివాళులర్పించారు. "డాలస్ నగరంలో అన్ని జాతుల, మతాల, ప్రాంతాల ప్రజలు కలిసికట్టుగా ముందుకు వచ్చి విశ్వశాంతికై పాటుబడిన మహనీయుడు మహాత్మా గాంధీ నిలువెత్తు విగ్రహాన్ని ఇర్వింగ్ పట్టణం లో సుందరమైన ఉద్యానవనంలో నెలకొల్పడం హర్షనీయం. భారతదేశపు హృదయమే భగవద్గీత, దాన్ని తన చేతిలో పట్టుకొని చేతలో చూపించారని అన్నారు. గాంధీ స్వచ్ఛ భారతానికై కలలు గన్నారని, ప్రజల్లో శుభ్రత పట్ల ఒక అవగాహన కలిగించడానికి తానే స్వయంగా పారిశుధ్య కార్యక్రమాలు చేసేవారని, ఇప్పుడు మన భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ కూడా అదే బాటలో పయనించడం విశేషం. మహాత్మా గాంధీ గోసంరక్షణ జరగాలని, గోసంరక్షణ అనేది ఒక మతానికి సంబంధించినది కాదని, అది భారతీయత కు సంబంధించినదని, స్వాతంత్రం వచ్చిన తరువాత మొట్ట మొదటి సంతకం గోవధ నిషేధం పై జరగాలని ఆశించారు. ప్రస్తుతం ఆ గోవధ నిషేధ ఆశయ సాధనలో ప్రభుత్వం అడుగులు వేయడం సంతోషదాయకం. మహాత్మా గాంధీ అన్ని మతాలను సమంగా గౌరవించాలి గాని మత మార్పిడులను ప్రోత్సహించకూడదని స్పష్టంగా చెప్పారు. గాంధీ విశ్వ మానవుడని, ఆయన చెప్పిన ప్రతి మాట మనం అమలుపరుచుకోగల్గితే, భారత దేశం ప్రపంచంలో అగ్ర స్థానంలో నిలుస్తుంది. విశ్వ శాంతికై పాటుబడిన మహనీయుడు మహాత్మాగాంధీ విగ్రహం వద్ద ఈ రోజు ఆయనకు నివాళులు అర్పించడం తన పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నాను" అని ఆయన అన్నారు. కేవలం సనాతన ధర్మ విలువలను, వైశిష్ట్యాలను చాటి చెప్పడం, ఆధ్యాత్మిక ప్రభోధనలే గాక, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించడం,

వివిధ భారతీయ కళలలో నిష్ణాతులైన వారికి పురస్కారాలు అందచేయడం, ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం, గోసంరక్షణా బాధ్యతలు చేపట్టడం అనే విషయాలే ధ్యేయంగా ఋషిపీఠం అనే ధార్మిక సంస్థ ద్వారా సామాజిక సేవ చేస్తున్న బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ గారి కృషి అభినందనీయమని డాక్టర్. ప్రసాద్ తోటకూర కొనియాడారు. ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ మెమోరియల్ అఫ్ నార్త్ టెక్సాస్ కార్యదర్శి రావు కల్వల, రవి పట్టిసం, లక్ష్మి గుంటూరి, శర్మ గుంటూరి, సాంబు మంథా, డాక్టర్. నరసింహా రావు వేముల, ఎంవిఎల్ ప్రసాద్, కరాౌ వెంకటాౌవు, వెంకట్ ములుకుట్ల తదితరులు పాల్గొని జాతిపితకు నివాళులు అర్పించారు.

